శ్రీ లలితా ఆవిర్భావ స్తోత్రమ్

భావార్థముతో.



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

లలితాదేవి ఆవిర్భావాన్ని కీర్తిస్తు దేవతలు చేసిన ఈ స్తోత్రమ్ అత్యంత శక్తివంతమైనది. ఈ స్తోత్రాన్ని ప్రతి రోజు వింటే లలితాదేవి పరిపూర్ణమైన అనుగ్రహం కలిగి మనకున్న అన్ని సమస్యలు తొలగి సుఖసంతోషాలతో వుండవచ్చు.

ఈ స్తోత్రాన్ని వినేటప్పుడు, చదివేటప్పుడు సాక్షాత్తు లలితాదేవి మన కళ్ళ కెదురుగుండా హోమగుండంలో నుంచి ఉద్భవిస్తున్నట్టుగా భావించాలి. ఈ విధంగా ప్రార్థిస్తే అనేక భువనభాండాలను పాలించే లలితా మహా పరా భట్టారిక అనుగ్రహం తప్పక కలుగుతుంది.

శ్రీ మాతా శ్రీ మహారాజ్ఞీ శ్రీమత్ సింహాసనేశ్వరీ।
చిదగ్ని కుండసంభూతా దేవకార్యసముద్యతా॥

భండాసురిని సంహరించడానికి లలితా దేవి చిదగ్ని కుండం నుంచి ఆవిర్భవించింది. లలితాదేవి ఆవిర్భావానికి దేవతలందరు కలిసి ఒక యజ్ఞం చేసారు. ఆర్తితో అమ్మవారిని అందరూ ప్రార్థించారు. అప్పుడు అమ్మవారి ఆవిర్భావం ప్రారంభమైంది. అమ్మవారి అనుగ్రహం కలిగి మామూలు నేత్రాలతో చూడటానికి వీలులేని పరబ్రహ్మ స్వరూపమైనట్టి అమ్మ అందరికి కనిపించే రూపంతో అనేక కోట్ల బ్రహ్మాండాలకు నాయకురాలైనటువంటి తల్లి మణిద్వీపంలో కూర్చుని అన్ని బ్రహ్మాండాలను శాసించే తల్లి హోమగుండంలోనుండి ఆవిర్భవించటం ప్రారంభించింది. అమ్మ ఆ చిదగ్ని కుండంలోనుంచి ఆవిర్భవిస్తునటువంటి స్వరూపాన్ని దేవతలు చూసి భక్తి పారవశ్యంతో ప్రార్ధన చేసారు.

అలా ఆవిర్భవించిన తల్లి స్వరూపానికి ఋషులు పెట్టిన పేరు లలితాదేవి. శ్రీ విద్యా అనే బాలా, నవాక్షరీ, పంచదశీ, షోడశీ మంత్ర రూపిణి లలితాదేవి. ఆ విధంగా ఆవిర్భవించిన లలితా దేవిని బ్రహ్మ, విష్ణువు, శివుడు, నారదుడు, సప్తఋషులు, గంధర్వులు, యక్షులు వచ్చి దర్శించుకున్నారు. సకల మంత్రాలకు అధీశ్వరియైనట్టి దుర్గాదేవి, విద్యా దేవత అయినటువంటి శ్యామల బ్రాహ్మి, మాహేశ్వరి, కౌమారి, వైష్ణవి, వారాహి, ఇంద్రాణి, చాముండి అనే సప్తమాతృకలు, అణిమాది అష్టసిద్ధులు వచ్చి లలితా పరమేశ్వరికి నమస్కరించాయి. వీరితో పాటు కోట్లకొద్ది యోగినీ గణాలు కూడా లలితాదేవిని దర్శించుకున్నాయి.

బ్రహ్మాండపురాణంలో శ్రీ విష్ణు స్వరూపులైనటువంటి హయగ్రీవులు లలితాదేవిని గురించి వివరంగా చెప్పారు. శ్రీ దేవి పుట్టుక, శ్రీపుర వర్ణన, శ్రీ విద్యా మంత్రాల విశిష్ఠిత, అంతర్యాగ బహిర్యాగ క్రమము, జప లక్షణము, హోమ ద్రవ్యాలు, శ్రీ చక్రము, శ్రీ విద్యా, గురు శిష్యుల సంబంధము పలు స్తోత్రాలను చెప్పారు.

మంత్రాలలో శ్రీ విద్య, విద్యలలో కాళీ విద్య, పురాలలో శ్రీపురం ఎలా ప్రధానమైనవో అలాగే శక్తులలో లలితాదేవి, శ్రీవిద్యోపాసకులలో పరమశివుడు గొప్పవారు.

– – – – = – – – –

పూర్వ యుగములలో భండాసురుడు, విశుక్రుడు, విషంగుడు అనే ముగ్గురు సోదర రాక్షసులు లోకములను అన్నిటినీ నిర్వీర్యం చేసివేశారు. భండాసురునికి ఒక వరం ఉంది. ఈ బ్రహ్మాండములో అతనిని ఎవరూ జయించలేరు. బాధను భరించలేని దేవతలు ఈ బ్రహ్మాండమునకు ఒక రంధ్రము చేసి ఆవతలి బ్రహ్మాండములో ఉన్న శంభుదేవుని తమను కాపాడవలసినదిగా ప్రార్థించారు. ఆ స్తోత్రమే శంభుదేవుని ప్రార్థన

శ్రీ శంభుదేవుని ప్రార్థన

01. జయ ఫాలనయన శ్రితలోలనయన సితశైలనయన శర్వా।
జయ కాలకాల జయ మృత్యుమృత్యు జయ దేవదేవ శంభో॥

02. జయ చంద్రమౌళి నమదింద్రమౌళి మణిసాంద్రహేళి చరణా।
జయ యోగమార్గ జితరాగదుర్గ మునియాగభాగ భర్గా॥

03. జయ స్వర్గవాసి మతివర్గభాసి ప్రతిసర్గసర్గ కల్పా।
జయ బంధుజీవ సుమబంధుజీవ సమసాంద్య రాగ జూటా॥

04. జయ చండచండతర తాండవోగ్రభర కంపమాన భువనా।
జయ హార హీర ఘనసార సారతర శారదాభ్రరూపా॥

05. జయ శృంగి శృంగి శ్రుతి భృంగి భృంగి
భృతి నంది నంది వినుతీ।
జయ కాలకంఠ కలకంఠకంఠ సురసుందరీస్తుత శ్రీ॥

06. జయ భావజాత సమభావజాత సుకలాజిత ప్రియాప్రీ।
జయ దగ్ధభావ భవ స్నిగ్ధభావ భవ ముగ్ధభావ భవనా॥

07. జయ రుండమాలి జయ రూక్షవీక్ష రుచిరుంద్రరూప రుద్రా।
జయ నాసికాగ్ర నయనోగ్ర దృష్టి జనితాగ్ని భుగ్న విభవా॥

08. జయ ఘోర ఘోరతరతాపజాప తప ఉగ్రరూప విజితా।
జయ కాంతిమాలి జయ క్రాంతికేలి జయ శాంతిశాలి శూలీ॥

09. జయ సూర్యచంద్రశిఖి సూచనాగ్ర నయలోచనాగ్ర ఉగ్రా।
జయ బ్రహ్మ విష్ణు పురుహూత ముఖ్య సురసన్నుతాంఘ్రి యుగ్మా॥

10. జయ ఫాలనేత్ర జయ చంద్రశీర్ష జయ నాగభూష శూలీ।
జయ కాలకాల జయ మృత్యుమృత్యు జయ దేవదేవ శంభో॥

ఇతి సర్వదేవతా కృత శ్రీ శంభుదేవుని ప్రార్థన సంపూర్ణమ్

- - - = - - -

(భండాసురుని అకృత్యములను తట్టుకొనలేని దేవతలు శంభుదేవుని రక్షించమని ప్రార్థించగా – ఈశ్వరుడు వారికి అన్నిటికి మూలమైన మహాశక్తిని (లలితాదేవిని) ప్రార్థించమని సలహా ఇస్తాడు. అప్పుడు దేవతలు పెద్ద హోమగుండాన్ని తయారుచేసి, ఆవలి బ్రహ్మాండములో ఉన్న అగ్నిని తీసుకుని వచ్చి రగిల్చి తమ శరీర భాగములనే సమిధలుగా హోమంలో వేస్తూ, ఆ తల్లి కొరకు హోమం చేస్తారు. వారి ప్రార్థనను మన్నించిన జగన్మాత ఆ హోమగుండం నుండి చిదగ్ని కుండ సంభూతగా ఆవిర్భవిస్తుంది. ఆవిధంగా ఆవిర్భవించిన మహాశక్తి స్వరూపిణికి 'లలితాదేవి' అని నామకరణం చేసి ఈ విధంగా స్తుతించి భండాసురుని సంహరించమని వేడుకుంటారు.)

- - - = - - -

శ్రీ లలితా ఆవిర్భావ స్తుతి
(శ్రీ లలితా అష్టకాలికా స్తోత్రమ్)

– భావార్థముతో. –

01. విశ్వరూపిణి సర్వాత్మే విశ్వభూతైక నాయకి।
లలితా పరమేశాని సంవిద్వహ్నేః సముద్భవ॥

ఓ విశ్వరూపిణీ! సర్వాత్మా! సమస్త ప్రపంచానికి యేకైక నాయకి! జ్ఞానాగ్ని నుండి పుట్టినటువంటి లలితా పరమేశ్వరీ నీకు నమస్కారము.

02. అనంగరూపిణి పరే జగదానందదాయిని।
లలితా పరమేశాని సంవిద్వహ్నేస్సముద్భవ॥

ఓ అనంగ రూపిణీ! పరా! సర్వజగత్తుకు ఆనంద ప్రదాయినీ! జ్ఞానాగ్ని నుండి పుట్టినటువంటి లలితా పరమేశ్వరీ నీకు వందనము.

03. జ్ఞాతృజ్ఞానజ్ఞేయరూపే మహాజ్ఞానప్రకాశిని।
లలితా పరమేశాని సంవిద్వహ్నేస్సముద్భవ॥

జ్ఞాతా – జ్ఞానము – జ్ఞేయము అను త్రిపుటేశ్వరరూపిణీ! మహా జ్ఞాన ప్రకాశిని! – జ్ఞానాగ్ని నుండి పుట్టినటువంటి లలితా పరమేశ్వరీ నీకు నమఃసుమాంజలి!

04. లోకసంహారరసికే కాళికే భద్రకాళికే।
లలితా పరమేశాని సంవిద్వహ్నేస్సముద్భవ॥

లోకసంహారమందు ప్రీతికలదానా! కాళీ! భద్రకాళీ! – జ్ఞానాగ్ని నుండి పుట్టినటువంటి లలితా పరమేశ్వరీ నీకు నమస్కారము.

05. లోకసంత్రాణరసికే మంగళే సర్వమంగళే।
లలితా పరమేశాని సంవిద్వహ్నేస్సముద్భవ॥

లోకరక్షణయందు ప్రీతి కలదానా! మంగళా! సర్వమంగళా! –జ్ఞానాగ్ని నుండి పుట్టినటువంటి లలితా పరమేశ్వరీ నీకు ప్రణామములు.

06. విశ్వసృష్టిపరాధీనే విశ్వనాథే విశంకటే।
లలితా పరమేశాని సంవిద్వహ్నేస్సముద్భవ॥

సమస్త సృష్టికి ఆధారమైన దేవీ! సమస్త జగత్తుకు ప్రభువైన తల్లీ! సంకటములను పోగొట్టు మాతా! – జ్ఞానాగ్ని నుండి పుట్టినటువంటి లలితా పరమేశ్వరీ నీకు కైమోడ్పులు.

07. సంవిద్వహ్ని హుతాశేష సృష్టి సంపాదితాకృతే।
లలితా పరమేశాని సంవిద్వహ్నేస్సముద్భవ॥

జ్ఞానాగ్ని నుండి సమస్త సృష్టి చేసిన జననీ! జ్ఞానాగ్ని నుండి పుట్టిన లలితా పరమేశ్వరీ నీకు అభివాదములు.

08. భండాద్యైస్తారకాద్యైశ్వ పీడితానాం సతాం ముదే।
లలితా పరమేశాని సంవిద్వహ్నేస్సముద్భవ॥

భండాసుర, తారకాసురాది రాక్షసులచే పీడించబడే సత్పురుషులకు సంతోషము కలిగించే జగన్మాతా! జ్ఞానాగ్ని నుండి పుట్టినటువంటి లలితా పరమేశ్వరీ నీకు శత సహస్ర కోటి నమస్కారములు.

బ్రహ్మాండ పురాణాంతర్గత లలితా ఆవిర్భావ స్తోత్రమ్ సంపూర్ణమ్

– – – = – – –

సర్వ దేవతా కృత లలితా స్తోత్రమ్

ప్రాదుర్బభూవ పరమం తేజః పుంజమానూపమమ్।
కోటిసూర్య ప్రతీకాశం చంద్రకోటిసుశీతలమ్॥

తన్మధ్యమే సముదభూచ్చక్రాకార మనుత్తమమ్।
తన్మధ్యమే మహాదేవి ముదయార్క సమప్రభామ్॥

జగదుజ్జీవనాకారాం బ్రహ్మ విష్ణు శివాత్మికామ్।
సౌందర్య సారసీమాన్తా మానందరస సాగరామ్॥

జపాకుసుమసంకాశాం దాడిమీకుసుమాంబరామ్।
సర్వాభరణసంయుక్తాం శృంగారైక రసాలయామ్॥

కృపాతారంగితాపాంగ నయనాలోక కౌముదీమ్।
పాశాంకుశేక్షు కోదండ పంచబాన లసత్కరామ్॥

తాం విలోక్య మహాదేవీం దేవాస్సర్వే స వాసవాః।
ప్రణేముర్ముది తాత్మానో భూయో భూయో ఖిలాత్మికామ్॥

మంగళకరమైన వాటన్నిట్లోను అతి మంగళకరమై, సర్వ మంగళ నామధేయురాలవై అన్ని అర్థములను సాధించి శరణు జొచ్చిన వారికి ఆశ్రయమిచ్చే పరమశివుని అర్ధాంగి ఐన ఓ పార్వతీ! ఓ దుర్గాదేవీ! ఓ నారాయణీ నిన్ను శరణు కోరుతున్నాను.

– – – = – – –



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.-944 044 9650, 994 994 1430)